హామీలు అమలు చేయాలి


పాలకుర్తి: పుట్నూర్‌లో..


మంథని: ఆందోళన చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


కమాన్‌పూర్‌లో..

• బీఆర్‌ఎస్ నాయకుల రాస్తారోకో

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు అమలు చేయాలని బీఆర్‌ఎస్ మాజీ ఎంపీపీ బాలాజీరావు, రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు పాల రామారావు, సింగిల్‌విండో చైర్మన్ సందీప్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. మండల కేంద్రంలోని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రాజీవ్ రహదారిపై ఆదివారం రాస్తారోకో ఆందోళన చేపట్టారు. నాయకులు సూర శ్యామ్, కూకట్ల గోపి, దయాకర్, అంజయ్య గౌడ్, వెంకటేశ్, బాబురావు, సంపత్, సాదిక్, శ్రీనివాస్, నరేందర్ పాల్గొన్నారు.

మంథని: రైతుబంధు అమలు చేయాలని మంథనిలో బీఆర్‌ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో ఆదివారం ఆందోళన చేశారు. మంథని మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్, నాయకులు తరగం శంకర్‌లాల్, వేముల లక్ష్మయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్, కుమార్ ఉన్నారు.

ఎలిగేడు: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ధర్నా నిర్వహించారు. మాజీ ఎంపీపీ దంపతులు తానిపర్తి స్రవంతి మోహన్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, మాజీ సర్పంచ్ కొండయ్యరాజు, సాయి, న్యాతరి పోచాలు, వినోద్ , కొండయ్య, కవ్వంపల్లి నారాయణ, గోల లక్ష్మణ్, కవ్వంపల్లి అనిల్, రాము, అజయ్, బాపయ్య పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. బొమ్మగాని అనిల్, గుర్రం లక్ష్మి మల్లు, పోలుదాసరి సాయికుమార్, మాజీ సర్పంచ్‌లు కొండ వెంకటేశ్, ఆకుల గట్టయ్య, నాయకులు కొయ్యడ రవి, ఎద్దు రాజయ్య, బొల్లపెల్లి శంకర్ గౌడ్, కొండి అనిల్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం నిరసన దీక్షతోపాటు ఆందోళన, రాస్తారోకో చేశారు. మాజీ ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, మాజీ సర్పంచులు నాగార్జున్‌రావు, సిలారపు మల్లయ, గోనె శ్యాం, తీగల నాగరాజు, రవి, నాయకులు వివేక్, కొల్లూరి రాయమల్లు, దేవేందర్, బొల్లమల్ల శంకర్, కదురు సతీశ్, సారగంపాణి, దేవయ్య, కుమార్, నవీన్, కనుకయ్య, మల్లయ్య, చందు, సదానందం పాల్గొన్నారు.

పాలకుర్తి: మండలంలోని పుట్నూర్ గ్రామ కూడలిలో ఆందోళన చేశారు. నాయకులు అల్లం రాజయ్య, పున్నం సాగర్, సర్వర్‌పాషా, గద్వాల నరేశ్, బుట్టి శ్రీకాంత్, గాజుల ఐలేష్, ఆశాలు, జిట్‌పట్ సమ్మయ్య, మాదాసు శంకర్ పాల్గొన్నారు.

జూలపల్లి: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు రైతులతో కలిసి నిరసన తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, పార్టీ మండల అధ్యక్షుడు చుక్కరెడి, కుంట రాజేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ధర్మారం: మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుని రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. సహకార సంఘాల ఫోరం జిల్లా చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చంద్రయ్య, నాయకులు అపర్ణ, లత, దేవి రాజేందర్, వెంకటస్వామి, మల్లేశంనాయక్, శ్రీనివాస్, వేణుగోపాల్, తిరుపతిగౌడ్, చంద్రశేఖర్, మాధవరావు, సలామొద్దిన్ పాల్గొన్నారు.


పాలకుర్తి: మొదటి హెచ్‌ఎంకు వెండి కడియం తొడుగుతున్న పూర్వ విద్యార్థులు


ఓదెల: కొలనూరులో 2003-04 బ్యాచ్ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పాలకుర్తి: మండలంలోని బసంత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. 1984 నుంచి 1994 వరకు పదో తరగతి పూర్తి చేసుకున్న దాదాపు 500 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఉదయం పూర్వ విద్యార్థులంతా బసంత్‌నగర్‌లోని శ్రీకోదండ రామాలయం నుంచి పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఆత్మీయ సత్కారం నిర్వహించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. పాఠశాల మొదటి ప్రధానోపాధ్యాయులు అంజనీప్రసాద్‌కి విద్యార్థులు వెండి కడియం బహూకరించారు.

కొలనూరు పాఠశాలలో..

ఓదెల: 20 ఏళ్ల తర్వాత 71మంది పూర్వవిద్యార్థులు కలిశారు. ఓదెల మండలం కొలనూరు హైస్కూల్‌లో 2003-04లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం హైస్కూల్లో సమ్మేళనం నిర్వహించుకున్నారు. అనంతరం గురువులను సన్మానించారు.

బాల్యం గుర్తుకు వచ్చింది



నేను బసంత్‌నగర్ పాఠశాలలో 1992–93 బ్యాచ్ విద్యార్థిని. ప్రస్తుతం వృత్తిరీత్యా ఛత్తీస్‌గఢ్‌లో కాలేజ్ లెక్చరర్‌గా పనిచేస్తున్నాను. చిన్ననాటి మిత్రులందరినీ కలుసుకోవడంతో పండుగ వాతావరణం ఏర్పడింది. పాఠశాలలో చదువుకున్న రోజులు గుర్తు చేసుకుంటూ గడపడంతో బాల్యం గుర్తుకు వచ్చింది. జీవితంలో మరిచిపోలేని రోజుగా నిలుస్తుంది.

– సంతోష్‌కుమార్, లెక్చరర్

రెండు నెలలు కష్టపడ్డాం



పదో తరగతి బ్యాచ్‌ల విద్యార్థులందరూ ఒక్కచోట కలుసుకునేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం కోసం రెండునెలలుగా కష్టపడ్డాం. ప్రతీవారం అందుబాటులో ఉన్న మిత్రులంతా సమావేశం అవుతూ కార్యక్రమ నిర్వహణ కోసం ఎంతో శ్రమించాం. సమష్టి కృషితో కార్యక్రమం విజయవంతమైంది.

– కుందారపు శంకర్, నిర్వాహక కమిటీ సభ్యులు

ఆత్మీయ సన్మానం విజయవంతం చేయాలి

కాల్వశ్రీరాంపూర్: ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నవంబర్ 10న కాల్వశ్రీరాంపూర్ ఎంపీడీవో కార్యాలయంలో మన ఊరు–మన జ్యోతి ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి కుటుంబ సమేతంగా తరలి రావాలని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు లింగమల్ల శంకరయ్య పిలుపునిచ్చారు. అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం కరపత్రాలు ఆవిష్కరించారు. మెరుగైన సమాజ నిర్మాణం కోసం, మహనీయుల ఆశయ సాధన కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కాళేశ్వరం జోనల్ అధ్యక్షుడు రాజన్న, జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల సమ్మయ్య, మండల అధ్యక్షుడు డి.రాంచంద్రం, నాయకులు చందు, రాజేశం, ఉమామహేశ్వర్, లింగమూర్తి, రాజయ్య, రమేశ్ పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీకి పరామర్శ


నివాళి అర్పిస్తున్న కొప్పుల ఈశ్వర్

జూలపల్లి: మండలంలోని కుమ్మరికుంట మాజీ ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశ్‌యాదవ్ తల్లి భీమమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా ఆదివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మల్లేశ్ కుటుంబాన్ని పరామర్శించారు. భీమమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, బీఆర్‌ఎస్ నాయకులు కుంట రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

26న మహాసభ విజయవంతం చేయాలి

సుల్తానాబాద్: మధ్యాహ్న భోజన పథకం వర్కర్లకు నెలకు రూ.10వేల జీతం ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం మధ్యాహ్న భోజన పథకం కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు వడ్డించాలంటే బడ్జెట్ సరిపోవడం లేదని, నిత్యావసరాల ధరలు పెరిగినందున వెంటనే రేట్లు పెంచాలని కోరారు. మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ ఈ నెల 26న మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఓదెల రమేశ్, మండల అధ్యక్ష, కమిటీ సభ్యులు లీలావతి, స్రవంతి, రచన, రత్నమాల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• క్రమశిక్షణ, నిజాయితీతో పనిచేయాలి

గోదావరిఖనిటౌన్: క్రమశిక్షణ, నిజాయితీతో పనిచేస్తేనే ఏ రంగంలోనైనా రాణించవచ్చని పెద్దపల్లికి బదిలీ అయిన గోదావరిఖని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మంజుల అన్నారు. ఈ మేరకు శనివారం రాత్రి గోదావరిఖని మున్సిఫ్ కోర్టు కాంప్లెక్స్‌లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆమె హాజరై మాట్లాడారు. అనంతరం ఆమెను బార్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్, ఏజీపీ నడిపెల్లి కిషన్‌రావు, గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్‌గౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీశ్, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

• హెడ్ కానిస్టేబుల్‌కు ఏఎస్సైగా పదోన్నతి

కమాన్‌పూర్: కమాన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండీ ఖలీల్ ఖాన్ ఏఎస్సైగా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన ఖలీల్‌ఖాన్‌ను ఎస్సై కొట్టే ప్రసాద్‌తో పాటు స్టేషన్ సిబ్బంది అభినందించారు.

• చెట్టుపై నుంచి పడి గీత కార్మికునికి గాయాలు

కమాన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన గర్రెపల్లి వెంకటేశ్ ఆదివారం ఉదయం ఈత చెట్టుపై నుంచి పడడంతో గాయాలయ్యాయి. వెంకటేశ్ గ్రామ శివారులో ఈతచెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా నిచ్చెన జారడంతో చెట్లపై నుంచి కిందపడిపోయాడు. అక్కడే ఉన్న తోటి గీత కార్మికులు వెంకటేశ్‌ను పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చేయి విరగడంతో పాటు నడుముకు గాయాలైనట్లు వైద్యులు తెలిపినట్లు తెలిపారు. ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించాలని గీతకార్మిక సంఘం అధ్యక్షుడు నగునూరి నర్సయ్య కోరారు.

• అన్ని అనుమతులు ఉన్నా.. ఇబ్బంది పెడుతున్నారు

గోదావరిఖని: తాను ఇళ్లు నిర్మించుకునేందుకు అన్ని అనుమతులు ఉన్నా సింగరేణి ఆర్జీ–1 ఆఫీసర్ ఇబ్బంది పెడుతున్నారని బాధితుడు ఎ.సదానందం వాపోయాడు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటికి అడ్డంగా గోడ నిర్మించారని ఆరోపించాడు. తనను దూషించిన అధికారిపై ఫిర్యాదు చేసినా స్థానిక పోలీసులు పట్టించుకోలేదని, పోలీస్ కమిషనర్ జోక్యం కేసు నమోదు చేశారన్నారు.

• నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

గోదావరిఖనిటౌన్: నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం పాఠశాల నడిపిస్తున్న స్థానిక ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం కోరారు. ఆదివారం పదో తరగతి విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోందనే సమాచారం మేరకు వెళ్లి నిర్వాహకులను నిలదీశారు. సమాచారాన్ని మండల విద్యాధికారికి ఫోన్‌లో తెలపగా తక్షణమే స్పందించి పాఠశాలను మూసివేయించినట్లు తెలిపారు. నిబంధనలు పాటించని పాఠశాలపై విద్యాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. నాయకులు మాతంగి సాగర్, కల్వల సునీల్, గొడిసెల ప్రణీత్ పాల్గొన్నారు.

• పద్మశాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా లక్ష్మణ్

పెద్దపల్లిరూరల్/ఎలిగేడు: నియోజకవర్గం పరిధిలోని ఎలిగేడుకు చెందిన గ్యాజంగి లక్ష్మణ్‌కు పద్మశాలీ సంఘం రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర సంఘం అధ్యక్షుడు కామర్తం మురళి, ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు, గ్యాజంగి లక్ష్మణ్‌ను రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ధృవీకరణ పత్రం అందజేశారు.

• ఘనంగా సంకటహర చతుర్థి

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని శివాలయంలో సంకటహర చతుర్థిని పురస్కరించుకుని ఆదివారం గణపతికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. గణపతి పూజ, నవగ్రహ పూజలు నిర్వహించారు.

• చికిత్స పొందుతూ ఆటో డ్రైవర్ మృతి

ముత్తారం: మండలంలోని కేశనపల్లికి చెందిన బండి లక్ష్మయ్య(48) అనే డ్రైవర్ జ్వరంతో కరీంనగర్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఐదారురోజుల నుంచి జ్వరం, రక్తకణాలు తగ్గి పరిస్థితి విషమించడంతో చనిపోయాడని స్థానికులు తెలిపారు.

క్లుప్తంగా

ఎల్‌వోసీ అందజేత


ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే

ఎలిగేడు: మండల కేంద్రానికి చెందిన బాలుసాని స్నిగ్ధ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. ఆరోగ్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి రూ.రెండు లక్షలు మంజూరు చేయించి ఎల్‌వోసీ పత్రాన్ని ఆదివారం స్నిగ్ధ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే విజయరమణారావు అందజేశారు. మాజీ ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వర్‌రావు, బుర్ల వెంకటసత్యం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం


సన్మానిస్తున్న అన్నయ్యగౌడ్ స్నేహితులు

సుల్తానాబాద్: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్‌ను ఆయనతో పాటు స్కూల్లో చదువుకున్న స్నేహితులు ఆదివారం సన్మానించారు. సుల్తానాబాద్‌లోని అన్నయ్యగౌడ్ గృహంలో ఆయనను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై నారాయణబాబు, హెడ్ కానిస్టేబుల్ అలీ మహమ్మద్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొమురవెల్లి భాస్కర్, రైస్‌మిల్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి పల్ల వాసు, వర్తక మండలి పట్టణ ఉపాధ్యక్షుడు ఒల్లాల రాజు, పల్ల శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, నగునూరి శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, మంద కిషన్, శ్రీనివాస్, రాజేశం న్యాయవాది గోపీనాథ్ ఉన్నారు.

పద్మశాలీల అభివృద్ధికి కృషిచేస్తా


సన్మానిస్తున్న రాష్ట్ర కార్యదర్శి రామచందర్

సుల్తానాబాద్: పద్మశాలీ కులసంఘం అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని పద్మశాలీ సేవా సంఘం జిల్లా అడ్‌హక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య అన్నారు. హైదరాబాద్ ఎల్బీనగర్‌లో ఆదివారం దసరా మేళా, పద్మశాలీ ఆత్మీయుల సమ్మేళనం కార్యక్రమంలో వలస నీలయ్యను దసరా మేళా కమిటీ సభ్యులు సన్మానించారు. తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం అధ్యక్షులు మురళి, ప్రధాన కార్యదర్శి రామచందర్‌రావు, జిల్లా పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షులు గుండేటి రాజేశ్, గ్యాజంగి లక్ష్మణ్ పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న ఎస్సై ప్రసాద్

కమాన్‌పూర్: మండల ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేవారు మధ్యవర్తులు లేకుండా నేరుగా వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ఓదెల: కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ బీఆర్‌ఎస్ మండలం అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఓదెలలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం మాజీ జెడ్పీటీసీ గంట రాములుయాదవ్ మాట్లాడుతూ మాయమాటలతో రైతులను మోసం చేసిన కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదన్నారు. పార్టీ నాయకులు బండారి ఐలయ్య యాదవ్, మాజీ సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి, జలపతి పాల్గొన్నారు.



ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ ప్రగతినగర్‌లో తాగునీటి ట్యాంక్ చుట్టూ నీరు నిలిచి దోమలు, పందులకు ఆవాసాలుగా మారాయి. అపరిశుభ్రమైన నీటిని తాగడంతో రోగాల బారిన పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి నీటి ట్యాంక్ పరిసరాలను శుభ్రం చేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

వాట్సాప్ చేయండి..

మా ఫోన్ నంబర్ : 97053 46608

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

సింగరేణి వార్తలు

మారుపేర్ల కార్మికుల పిల్లలకు ఉద్యోగాలివ్వాలి


నివాళి అర్పిస్తున్న యూనియన్ నాయకులు

గోదావరిఖని: సింగరేణి మారుపేర్ల కార్మికుల పిల్లలకు వెంటనే పెండింగ్ ఉద్యోగాలివ్వాలని కార్మిక సంఘాల నాయకులు రియాజ్ అహ్మద్, మడ్డి ఎల్లాగౌడ్, మెండె శ్రీనివాస్, యాదగిరి సత్తయ్య, వడ్డేపల్లి శంకర్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో విజిలెన్స్ డిపెండెంట్ బాధితుడు, గుండెపోటుతో మృతి చెందిన శ్రీధర్‌కు ఆదివారం నివాళి అర్పించారు. విజిలెన్స్ విచారణ పేరుతో రావాల్సిన ఉద్యోగం ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండటంతో శ్రీధర్ అనే డిపెండెంట్ మనోవేదనతో మృతి చెందాడన్నారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి సంతాపం తెలిపారు. ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా వెంటనే మారుపేర్ల కేసులు వెంటనే వన్‌టైం మెజర్ కింద అందరికీ ఉద్యోగాలు కల్పించాలని వారు కోరారు. విజిలెన్స్ పేరుతో యాజమాన్యం ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ఇలాంటి సంఘటనలు మరిన్ని జరగకముందే యాజమాన్యం డిపెండెంట్లు అందరికీ వన్‌టైం మెజర్ కింద ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మారుపేరు విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు లక్క శ్రావణ్, తిరుమల్, శ్రీనివాస్, సునీల్, నవీన్, సత్యం, వెంకటేశ్, కార్తీక్, శ్రీకాంత్, అరుణ్, సుధాకర్, సతీశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటేషన్లలో సీనియర్లకు ప్రాధాన్యం ఇవ్వాలి


మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

గోదావరిఖని: సింగరేణి డిప్యూటేషన్లలో సీనియర్లకు ప్రాధాన్యమివ్వాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. హెచ్‌ఎంఎస్ కార్యాలయంలో ఆదివారం సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులకు సర్వీస్‌లో డిప్యూటేషన్ ఇవ్వకుండా జూనియర్ కార్మికులకు ఇస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు దీనిపై దృష్టిసారించి పారదర్శకత పాటించాలని కోరారు. మారుపేర్ల కార్మికుల పిల్లలను ఇబ్బంది పెట్టకుండా సంస్థలో ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో సింగరేణివ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని తెలిపారు. నాయకులు ఐ.కృష్ణ, జి.రాములు, జక్కుల నారాయణ, నరేశ్, ఎం.కొమురయ్య, పి.శేఖర్, జి.మల్లేశం, ఇ.రాజేందర్, పెగడపల్లి రాజనర్సు పాల్గొన్నారు.

రిటైర్డ్ కార్మికుల ఆత్మీయ సమ్మేళనం


ఒక్కచోట చేరిన రిటైర్డ్ కార్మికులు

గోదావరిఖని: సింగరేణి రిటైర్డ్ కార్మికుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక గంగానగర్‌లోని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. జీడీకే–6ఏ గనిలో పనిచేసిన కార్మికులంతా ఒక్కచోట చేరి అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి స్నేహాన్ని గుర్తు చేసుకుని సంతోషంగా గడిపారు. మాజీ కార్మికులు వి.గోపాలస్వామి, ప్రతాప్‌రెడ్డి, శంకర్, మాధవరెడ్డి, పాషా పాల్గొన్నారు.

ఏజీపీగా ఆంజనేయులు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆంజనేయులు

సుల్తానాబాద్/ఎలిగేడు: సుల్తానాబాద్ జూనియర్ సివిల్ కోర్టుకు నూతన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా సీనియర్ దూడం ఆంజనేయులును ప్రభుత్వ నియమించింది. తన నియామకానికి సహకరించిన సందర్భంగా ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావును ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. తన నియామకానికి సహకరించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమత, మాజీ జెడ్పీటీసీ మినుపాల స్వరూప, ప్రకాశరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, కుమార్ కిషోర్, అమిరిశెట్టి తిరుపతికి ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

నియోజకవర్గం అభివృద్ధిపై ప్రచారం చేయాలి


మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: రాబోయే కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలో రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రచారం చేయాలని కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేశ్ సూచించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో ఆదివారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారి వివరాలు సేకరించాలన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

పాలకుర్తి: మండల కేంద్రానికి చెందిన డ్రైవర్ సతీశ్ కుటుంబాన్ని రామాలయం పూజారి హరీష్ ఆదివారం పరామర్శించారు. ఇటీవల సతీశ్ పాముకాటుతో మృతిచెందాడు. హరీశ్ 25కేజీల బియ్యం అతడి కుటుంబ సభ్యులకు అందజేశారు. వెంకటేశ్, హరీశ్, నరేశ్, శ్రీనివాస్, అజయ్ పాల్గొన్నారు.